అక్షర కలం తెలుగు దిన పత్రికలో
వధువ వరుడు, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:
93962 18955

సంపుటి : 17 సంచిక : 212 | 11-09-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు

# చెక్ పెట్టాలి

- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరు లేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.



వార్త 2లో

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

# పదవీ ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది.



వార్త 2లో

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ

# వాసులకు అండ

### తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు

హైదరాబాద్,



నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు.అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.



# మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

### భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన

వార్త 2లో

2 లో..



# మేడారం మహా జాతరకు భారీగా ఏర్పాట్లు

మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

## జూబ్లీహిల్స్ నుంచే

# బిఆర్ఎస్ జైత్రయాత్ర

వార్త 2లో



### జమిక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

### నివాళి అర్పించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు- చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీ-ఆర్ స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని కేటీ-ఆర్ తెలిపారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.



వార్త 2లో

# ట్రంప్ సుంకాలతో ఎదురుదెబ్బలు

ఆదాయం పెంచుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇతర దేశాలపై కొరడా ఝుళిపిస్తే.. ఆ దెబ్బ అమెరికా కంపెనీలకే తగులుతోంది. దీంతో అక్కడి వ్యాపార కంపెనీలు లబోదిబోమంటున్నాయి. ఇది అమెరికాకు మేలు చేసేదెల ఉన్నా, ముందుగా తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది.

# 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

## రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు- తెలుస్తోంది.

# మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

## భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు- వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ-వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ-లు నిర్వహించారు. ఈ భేటీ- అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్లు- ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

# మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు

## భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క

**ములుగు, అక్షరకలం ప్రతినిధి**

మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు- తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.

# ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్లు

## మంత్రి వివేక స్పష్టీకరణ

**సిరిసిల్ల,**

ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. సిరిసిల్లలో సకలజనుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ హయాంలోనే కాళేశ్వర కట్టారు..వాళ్ల హయాంలోనే కూలిందన్నారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పచ్చి అబద్దాలు చెబుతోందని విమర్శించారు. ఇరిగేషన్ పై కేటీఆర్ కు కనీస అవగాహన లేదన్నారు. కాంగ్రెస్ కట్టిన ఎల్లంపల్లి నుంచే గోదావరి నీళ్లు హైదరాబాద్ కు తరలిస్తామని చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీపై కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలని వివేక్ డిమాండ్ చేశారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందన్నారు మంత్రి వివేక్. యువకుల బలిదానాలు చూసి చలించిపోయిన సోనియా తెలంగాణ ఇచ్చిందన్నారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు లక్ష ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్లలో ఇసుక మాఫియా రాజ్యమేలిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవ్ లప్ మెంట్ తో యువతతలో నైపుణ్యం కల్పిస్తున్నామని చెప్పారు. పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని.. కల్వకుంట్ల కుటుంబం ఖజానా ఖాళీ చేసినా..సీఎం రేవంత్ రెడ్డి స్కీమ్స్ కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందన్నారు. సిరిసిల్లలో జౌళి శాఖ కార్మికులను న్యాయం చేయాలని కోరుతున్నారు... తప్పకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఆనాడు తెలంగాణ రాష్టం కోసం పార్లమెంట్ లో కాక స్ఫూర్తితోనే కొట్లాడామని తెలిపారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

## అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

## మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్

## రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరు లేన్ల విస్తరణ

## లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం

## రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

## రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్

## చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్టానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు- సమాచారం. లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

## జమిలీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**







అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు-కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు-గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు- ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు- వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

# ట్రంప్ సుంకాలతో ఎదురుదెబ్బలు

## అమెరికన్ వ్యాపారవేత్తల ఆందోళన

**వాషింగ్టన్,అక్షరకలం ప్రతినిధి**

ఆదాయం పెంచుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇతర దేశాలపై కొరడా ఝులిపిస్తే.. ఆ దెబ్బ అమెరికా కంపెనీలకే తగులుతోంది. దీంతో అక్కడి వ్యాపార కంపెనీలు లబోదిబోమంటున్నాయి. ఇది అమెరికాకు మేలు చేసేదెల ఉన్నా, ముందుగా తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అగ్రరాజ్యానికి చెందిన మెజారిటీ-కంపెనీలు చైనా నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండటమే అందుకు కారణం. చైనా నుంచి అత్యధిక సుంకాలు వసూలు చేయాలని వాషింగ్టన్ భావించగా.. బీజింగ్ కూడా తాము తక్కువ తినలేదని ప్రతీకార సుంకాలు విధించింది. దీంతో అమెరికా కంపెనీలే ఎక్కువగా నష్టపోనున్నాయని షాంఘైలోని అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ సర్వేలో మొత్తం 254 కంపెనీల్లో మూడోవంతు పాల్గొన్నాయి. చైనాలో కొత్త సుంకాల వల్ల తాము అంచనా వేసిన ఆదాయం తగ్గుతుందని అవి పేర్కొన్నాయి. అయితే, బ్యాంకింగ్, కొన్నిరకాల ఇతర పరిశ్రమలు అమెరికా(ఃూఅ)కు ఎటు-వంటి ఎగుమతులు, దిగుమతులు చేయడం లేదు. ఇలాంటి కంపెనీలు దాదాపు మూడింట ఒక వంతు ఉన్నాయని తెలిసింది. వీటిపై మాత్రమే టారిఫ్‌ల భారం ఉండదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా దిగుమతులపై తొలుత అదనంగా 30 శాతం సుంకాలు విధించారు. తర్వాత వాటిని 145 శాతానికి పెంచారు. దీనిపై డ్రాగన్ కూడా దీటుగా స్పందించడంతో పరస్పర సుంకాలపై వెనక్కి తగ్గాలని ఇరు దేశాధినేతలు మేలో నిర్ణయించుకున్నారు. దీంతో చైనా 10 శాతం సుంకాలతో సరిపెట్టింది. నూతన టారిఫ్‌ల ప్రభావం చైనా నుంచి అమెరికాకు ఎగుమతులు చేసే కంపెనీలు, అగ్రరాజ్యం నుంచి కొన్ని రకాల ముడిసరకు దిగుమతి చేసుకొనే కంపెనీలపై పడింది. వీటిలో ముఖ్యంగా రసాయన కంపెనీలు ఉన్నాయని షాంఘై ఛాంబర్ లీడర్స్ తెలిపారు. సుంకాలు మా కార్యకలాపాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆ బృంద అధ్యక్షుడు పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికా, చైనాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. సుంకాలు, ఇతర అంశాలపై ఏవిధంగా ముందుకెళ్తున్నారనే విషయంపై స్పష్టత రావడం లేదు. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన కంపెనీలకు ఈ అనిశ్చితి ఒక సవాలుగా మారిందని జెంగ్ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ చట్టాల ఆధారంగా సుంకాలు విధిస్తున్నారని, అవి చెల్లుబాటు కావని ఇప్పటికే పలు కోర్టులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా తీర్పునిచ్చాయి. ఈ తీర్పులపై ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# కాంగ్రెస్ పాలనలో ఢిల్లీ యాత్రలు

## పదేపదే సిఎం రేవంత్, మంత్రుల ప్రదక్షిణలు

హైదరాబాద్,

కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీ యాత్రలు చేశారు. ఏ చిన్నపనయినా అధిష్టానం అనుమతి తప్పనిసరి. ఫోన్‌లో మాట్లాడడానికి ఉండదు. కేవలం వ్యక్తిగతం గా పరదా చాటున మాట్లాడాల్సిందే. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఈ విషయంలో మాత్రం ఫ్యూడల్ విధానంలోనే సాగుతున్నారు. సిఎంలు సామంతరాజుల్లా ఢిల్లీ చుట్టు చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. సిఎంగా రేవంత్ రెడ్డికి కూడా ఇది తప్పడం లేదు. తెలంగాణ రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడూ అని ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణ మిగిలే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నప్రతిసారీ ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. కాంగ్రెస్ అధిష్టానంలో రేవంత్ రెడ్డి వెళ్లిన ప్రతిసారీ చర్చలు జరుపుతారు. అనేక సమస్యలు ప్రస్తావిస్తారని తెలుస్తోంది. కానీ పెద్దగా ఫలితం ఉండడం లేదు. మంత్రివర్గ విస్తరణ పూర్తిస్థాయిలో జరగలేదు. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్ల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్ నియామకం అయ్యాక ఆయనను కేబినేట్‌లోకి తీసుకుంటారని అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది కీలక పాత్ర. ఆయన లేకుండా ఉద్యమాన్ని చూడలేం. అందుకే తొలి ప్రాధాన్యం ఆయనకే ఉంటుందని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. కోదండరామ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా స్పష్టత ఉంది. ఇక రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు నేటికీ మంత్రి పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ అమాత్య పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయన్నది చూడాలి.



# జీవితం క్షణ భంగురం ! (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,

మానవ జన్మ ఎక్కువ కాలం ఉండదు. ఈజీవితం బుద్బుదప్రాయం. ఉన్న కొద్ది కాలంలో మంచి అనిపించుకునేలా జీవించాలి. ఇలాంటి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి. ఆదర్శంగా జీవితం గడపాలి. ఉన్న కాలాన్ని సక్రమంగా వాడుకోవాలి. 'దుర్లభో మానుషోదేహః' శరీరం లభించడమే చాలా కష్టం, 'దేహినాం క్షణ భంగురః' లభించినది ఒక క్షణమంత కూడా ఉండదు. ఇది మెరుపు కంటే కూడా ప్రమాదకరమైనది. మెరుపు ఎట్లా ఐతే పోయేదో, ఆ వెలుతురును పట్టించుకోం, అట్లానే శరీరం పోయేది అని తెలిసి కూడా దానికోసం ఎన్ని తప్పుడు పనులు చేస్తున్నామో గుర్తించాలి. పోయేదే అయినా ఇది పోయేది అని అనుకోనివ్వటం లేదు. కేవలం శరీరంకోసం బ్రతుకుతున్నాం అంటే ఇది ఎంత ప్రమాదమైనదో గుర్తించాలి. మెరుపు పోతుందని తెలుసు మనం వాడుకోం, అందుకే ఆ మెరుపే నయం. ఇట్లాంటి స్థితిలో మనం ఎన్నో జన్మలలో ఒకసారి మనిషి అయినప్పుడు దైవాన్ని గురించి ఆలోచించి, ఆ జ్ఞానాన్ని ఇచ్చే మహానుభావులని విశ్వసించి వారికి తగినట్లు బ్రతికగలిగితే, అట్లాంటి జన్మ కోటికి ఒకటైనా ఉంటుందో లేదో అని చెప్పవచ్చు. 'తత్రాపి దుర్లభం మన్యే వైకుంఠ ప్రియదర్శనం' మానవ జన్మలభించడమే గొప్ప అంటే, అట్లాంటి మానవ జన్మలో దైవాన్ని గుర్తించి బ్రతకడం, వైకుంఠ ప్రియులైన వారి దర్శనం లభించడం, వారి అభిమానం పొందటం ఎంత కష్టమో అనేది ఋషివాక్కు!! పరాశర మహర్షి వంటి వారికే అట్లా అనిపిస్తే ఇక మన గురించి ఆలోచించాలి. ఇవన్నీ మనిషికి చెప్పాల్సొచ్చింది, అది చెప్పడానికే రామావతారం. పురాణాలు, ఇతిహాసాలు అన్నీ మానవుడు సన్మార్గంలో నడవడానికి ఉపయోగపడేవే. వాటిని చదివి ఆ మార్గంలో పయనించినప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుంది. మన జీవితం సుఖవ ుయంగా సాగుతుంది.

# ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

## రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జెడ్

## సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్

ఖాట్మండ్,

హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ



ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు- మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# కనిపించకుండా పోయిన మాజీ ప్రధాని ఓలి

## రాజీనామా చేసిన ఓలి ఆచూకీ తెలియదన్న ఆర్మీ

ఖాట్మండ్,

జెన్-జెడ్ ఉద్యమానికి తలొగ్గి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేశాక, 24 గంటలు గడుస్తున్నా ఓలి ఆచూకీ మాత్రం ఇప్పటి వరకు లభించలేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని నిరసనకారులు ఏమైనా దాడి చేశారా, లేదంటే దుబాయ్‌కి పారిపోయారా? అన్నది ఇంకా తెలియలేదు. దీనిపై సైన్యం కూడా స్పష్టత ఇవ్వలేదు. ఓలి సమాచారం తమకు కూడా తెలియదని సైన్యం వెల్లడించింది. దీంతో ఆయన ఎక్కడ ఉన్నారన్న దానిపై సందిగ్ధం నెలకొంది. క్షేమంగానే ఉన్నారా? లేదంటే దుబాయ్ వెళ్లిపోయారా అన్న చర్చ నడుస్తోంది. అయితే ఓలి రాజీనామా చేశాక అజ్ఞాతంలోకి వెళ్లారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా నేపాల్ సైన్యం ఓలిని తన ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చిందని ఖాట్మండు నుంచి నివేదికలు అందాయి. కానీ ఆయన ఎక్కడున్నారన్న విషయం మాత్రం వెల్లడించలేదు. అయితే ఓలి మయన్మార్ రాజధాని నేపిడాకు పారిపోయినట్లు మరిన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ పుకార్లేనని సైన్యం కొట్టిపారేస్తోంది. సైన్యం ఇంకా అధికారింగా నిర్ధారించలేదు. కేపీ శర్మ ఓలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం రణరంగంగా మారింది. సోమ, మంగళవారాల్లో జరిగిన విధ్వంసానికి నేపాల్ రాజధాని ఖాట్మండు అతలాకుతలం అయిపోయింది. ప్రభుత్వ భవనాలు, కార్లు, ఆస్తులను నిరసనకారులు ధ్వంసం చేశారు. ఇక మాజీ ప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ భార్య రాజ్యలక్ష్మి చిత్రాకార్ సజీవ దహనం అయ్యారు. ఇక మంత్రులనైతే పరిగెత్తించి కొట్టారు. ఇక పరిస్థితులు చేదాటిపోవడంతో కేపీ శర్మ ఓలి(73) ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం సైన్యం పరిపాలనను అదుపులోకి తీసుకుంది. కర్ఫ్యూ సెప్టెంబర్ 11, సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని సైన్యం వెల్లడించింది. ఇక దోపిడీ, అల్లర్లకు పాల్పడుతున్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు- సైన్యం ప్రకటించింది. నిరసనల పేరుతో నేర కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. కొందరు లైంగిక దాడులకు కూడా పాల్పడుతున్నారని వివరించింది. దయచేసి పౌరులంతా సహకరించాలని సైన్యం ఒక ప్రకటనలో కోరింది.

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

## ఆక్రమణదారుల్లో గుబులు



హైదరాబాద్,

రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా.. హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు అప్పగించారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింద దూకుడు ప్రదర్శించనుంది. మూసీ పరివాహకం క్లీన్ కానుంది. అలాగే చెరువులకు విముక్తి దక్కనుంది.

# కాంగ్రెస్‌పై అసంతృప్తి సెగలు

## ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మఠాష్

## చాకలి ఐలమ్మకు వేముల నివాళి

నిజామాబాద్,

సుప్రీం తీర్పుపై తాత్సారం చేయడం సరికాదని, ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా తేల్చాల్సి ఉంది. మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ పదిమందిపై వేటు పడక తప్పదన్నారు. తెలంగాణ అభివృద్దిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ విజయం తప్పదని వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేముల ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉండేదన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు. కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు కెసిఆర్ అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఇవేవీ కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు తప్ప, నీటిని ఎత్తిపోసి వినియోగించుకునే ఆలోచనలు చేయడం లేదన్నారు. తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యమని అన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ఇప్పుడు ఈ పదినెలల్లో మరోమారు అదే రుజువయ్యిందని వేముల అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతు లయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడం తో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేసామని పేర్కొన్నారు. కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కానీ కాంగ్రెస్ తిరోగమన విధానాలు మనకు శాపంగా మారాయని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# స్థానిక సమరంపై మీనమేషాలు !

**రెండు తెలుగు రాష్టాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..**


ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్భికెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్దికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు.

## రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని కాంగ్రెస్ ప్రభుత్వమిది...

### బిఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న

### వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..!

**అక్షరకలం/ పాలేరు:**



ఎన్నికల్లో అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికలయ్యాక రైతులను, కార్మికులను, ఉద్యోగులను, అన్నివర్గాల ప్రజలను తుంగలో తొక్కిందని మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లపాటు రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడారని, ప్రజలందరినీ మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను తొలగించారని గుర్తు చేశారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తోసివేసి, యూరియా కోసం గంటల తరబడి లైన్లలో నిలబెట్టే పరిస్థితి తీసుకొచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా బీజేపీ %-% కాంగ్రెస్ పార్టీలకు చెరో ఎనిమిది మంది ఎంపీలు గెలిచినా, రైతుల కష్టాలు, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, కేంద్రం చేసే పనులకు మాత్రమే ప్రభుత్వం మద్దతుగా నిలుస్తున్నారని మండల అధ్యక్షులు వీరన్న ధ్వజమెత్తారు. తక్షణమే రైతులకు యూరియా అందించాలని, రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## శ్రీ శంకరనంద అన్నపూర్ణ పాదయాత్ర బృందానికి నిత్య అవసరాలు అందజేత

**చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)**

మహారాష్ట్ర పాండురంగాపురం నుండి విజయవాడ కనకదుర్గ ఆలయం వరకు వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్న శ్రీ శ్రీ శంకరనందా అన్నపూర్ణ ఆశ్రమం పాదయాత్ర బృందం చిట్యాలకు చేరుకొన్న సందర్భంగా వారికీ బీజేపీ సీనియర్ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ వంట సరుకులను అందజేశారు. సనాతన ధర్మం కోసం ధర్మ రక్షణ కోసం పాదయాత్ర చేస్తున్న పాదయాత్ర బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, కందాటి చంద్రా రెడ్డి. విష్ణు మరియు పాదయాత్ర బృందం సభ్యులు విన్ను సహేబ్. శ్రీరామ్. పూతబాయ్. సత్య భామ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో నల్గొండ జిల్లా శాఖ పక్షాన ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## బాలికల గురుకుల డిగ్రీ కళాశాల నందు పోలీస్ ప్రజా భరోసా, కార్యక్రమం అవగాహన ఏర్పాటు చేసిన సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య...

**సూర్యాపేట సెప్టెంబర్ 10 (అక్షర కలం)**

పోక్సో చట్టం అమలు, జిల్లా పోలీస్ షీ టీమ్స్ పనితీరు, భరోసా సెంటర్ పనితీరు, మహిళల బాలల రక్షణ చట్టాలు,



ఉన్నత లక్ష్యాలతో చదువుకోవడం, మంచి అలవాట్లు, వేధింపులపై ఫిర్యాదు చేయడం మొదలు అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకటయ్య మాట్లాడు నేటి సాంకేతిక సమాజంలో అనేక అసాంఘిక దురాచారాలు ఉన్నాయని వాటన్నిటిని చదువు అనే విజ్ఞానంతో ప్రారదొరాలని దానికి ఉన్నతమైన చదువు ముఖ్యమని చదువు విలువ గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని విజయాలు సాధించాలని తల్లిదండ్రులకు విద్యాసంస్థలకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. సైబర్ మోసాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మరకతవ్యాలకు యువత బానిసలై బంగారు భవిష్యత్ కోల్పోతున్నారని అలాంటి వాటిని దూరంగా ఉండాలని సూచించారు. సూర్యాపేట జిల్లా షీ టీమ్స్, భరోసా సెంటర్ సిబ్బంది మహిళా రక్షణలో పనిచేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియా నందు వచ్చే ప్రతి దానికి స్పందించవద్దు అని ఇంటర్నెట్ ద్వారా జ్ఞానాన్ని పొందాలి అన్నారు. వేధింపులకు సంబంధించి ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అన్నారు జిల్లా షీ టీం 8712686056 కు ఫిర్యాదు చేయాలని, డయల్ 100 కు చేయాలని కోరారు.

## తెలంగాణ పోరాట స్పూర్తి చాకలి ఐలమ్మ




**వలిగొండ సెప్టెంబర్ 10 అక్షరకలం:**

భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్పూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి వీరనారి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవార వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు చాకలి ఐలమ్మని కొనియాడారు.చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భూక్యా బీమా నాయక్, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి,నూతి రమేష్,కుంభం వెంకట పాపిరెడ్డి,గరిసే రవి, కంకల కిష్టయ్య,బోళ్ల శ్రీనివాస్, కాసుల వెంకన్న,చిలుగురి సత్తిరెడ్డి,బత్తిని సహదేవ్, వేలిమినేటి సురేష్,అయిటి పాముల రవీందర్,కొండూరు సాయి, మహ్మద్ రవుఫ్, సత్యనారాయణ, మైసోల్ల ప్రవీణ్, పోలేపాక జానకీరా ములు, మహిపాల్ పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

- హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య
- రాష్ట్ర కమిటీ సభ్యులుగా దుండ్ర కుమార్ యాదవ్,
- భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా తాటికంటి రవికుమార్ నియామకం

**భూపాలపల్లి టౌన్, సెప్టెంబర్ 10( అక్షర కలం )**




జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షులు దుండ్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై సంస్థ బలోపేతంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రతి పౌరుడు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా పరిపాలన సాగాలని కమ్యూనిటీల పేరుతో ఏర్పడిన విద్యావ్యవస్థలను రద్దు చేయాలని కామన్ విద్యా విధానం రూపొందించి వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ అమలు చేసి న్యాయం చేయాలని ఆయన సూచించారు. దేశ సంపదను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే అవినీతి, అక్రమార్కులను కఠినంగా శిక్షించే చట్టాలు రావాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు నిర్వహించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే బాధ్యతను జాతీయ మానవ హక్కుల కమిటీ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ వ్యక్తులు శక్తులుగా తమ వ్యక్తిత్వాన్ని నాయకత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. పలువురికి నియామకాలు అందించారు.

## మంత్రి క్యాంప్ ఆఫీసులో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10 ( అక్షర కలం )**

ములుగు జిల్లా కేంద్రములో మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు బుధవారం చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్పూర్తికి నిదర్శనమని మంత్రి సీతక్క అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని ఆమెగుర్తు చేశారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు అని మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ సెప్టెంబర్ 10 అక్షరకలం:ప్రభుత్వ పథకాల అమలుకోసం ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన కార్యదర్శులతో మాట్లాడి గ్రామ స్థాయిలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకొని,సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు..ఇప్పటి వరకు గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన అబివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఇందిరమ్మ రాజ్యం సాధించే దిశగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని,అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమ నాయక్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ,ఎంపీఓ కేదారేశ్వర్,డిప్యూటీ తహశీల్దార్ పల్లవి,హౌసింగ్ ఏఈ కిరణ్,గ్రామ పంచాయతీ కార్యదర్శిలు,తదితరులు పాల్గొన్నారు.

## బుద్దవనం సందర్శించిన పల్నాడు కలెక్టర్, ఎస్పీ

నాగార్జునసాగర్, సెప్టెంబర్,10: తెలంగాణ టూరిజం నాగార్జునసాగర్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనాన్ని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్టం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కంచి శ్రీనివాస రావు సందర్శించారు. నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామును సందర్శించిన అనంతరం బుద్ధవనం చేరుకొని బుద్ధ చరితవనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు.. బుద్దవనం మహాస్థూపం లోని సమావేశ మందిరంలో బుద్దవనం ప్రాజెక్టుకు సంబంధించిన వీడియోని వీక్షించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్




# కేకేఆర్‌లో నాకు గౌరవం దక్కలేదు

### అందుకే కేకేఆర్ నుండి బయటకు వచ్చా

### శ్రేయాస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ ఆ వెంటనే జట్టును వీడాడు. అసలు కేకేఆర్ నుంచి ఎందుకు బయటకు వచ్చాడని అప్పట్లో తెగ రూమర్స్ వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వాటన్నింటికి క్లారిటీ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌లో తనకు లభించిన గౌరవం కేకేఆర్‌లో లేదని తెలిపాడు. పంజాబ్ జట్టులో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలిగానని, కేకేఆర్‌లో మాత్రం చర్చల్లో భాగస్వామినే కానీ పూర్తి స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఐపీఎల్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న శ్రేయాస్ అయ్యర్..




కోల్‌కతా నైట్ రైడర్స్‌కి ట్రోఫీ అందించి బయటకొచ్చాడు. కేకేఆర్ ఫ్రాంఛైజీనే అయ్యర్‌ని వదిలేసిందని కొందరు అంటుంటే.. తానే బయటకు వచ్చానని శ్రేయాస్ అయ్యర్ అంటున్నాడు. పంజాబ్ కింగ్స్‌లో దక్కిన గౌరవం.. కేకేఆర్‌లో లేదంటూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చి వెంట్రుకవాసిలో టైటిల్‌ను కోల్పోయిన శ్రేయాస్ అయ్యర్ .. కేకేఆర్‌లో తాను పూర్తిగా ఇమడలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. చర్చల్లో భాగంగా మాత్రమే ఉన్నానని, కానీ పూర్తి స్థాయి స్వేచ్ఛ దక్కలేదని చెప్పాడు. అయితే, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్, కోచ్‌లు మాత్రం తన మాట వినాలనే తపన చూపారని.. అందుకే కెప్టెన్సీలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నానంటూ వెల్లడించాడు. నేను కెప్టెన్‌గా, ఆటగాడిగా జట్టుకు చాలా ఇస్తాను. నాకు గౌరవం దక్కితేనే అన్నీ సాధ్యమవుతాయి. పంజాబ్ కింగ్స్‌లో అదే జరిగింది. అక్కడ కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు.. అందరూ నాకు అండగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఉత్సాహంతో జట్టులో చేరినప్పుడు వాళ్లంతా నా మాట వినాలనే తపన చూయించారు. ఆ కారణంతోనే మైదానంలో, బయటా నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలిగాను. మేనేజ్‌మెంట్, కోచ్‌లతో జరిగే ప్రతి మీటింగ్‌లో పాల్గొని వ్యూహాత్వకంగా సహకరించడం నాకు చాలా ఇష్టం” అని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు.ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్ బయటకు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, తాను తీసుకున్న నిర్ణయం వెనుక తెలియని బాధ ఉందని శ్రేయాస్ మాటల్లోనే తెలిసింది. కేకేఆర్‌లో కెప్టెన్‌గా వ్యవహరించినప్పటికీ, పంజాబ్‌లోలా పూర్తి స్వేచ్ఛతో వ్యవహరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కేకేఆర్‌లో నేను చర్చల్లో భాగమే అయినా.. పూర్తిగా ఇమడలేక పోయాను. కానీ ఇప్పుడు ఉన్న స్థాయికి రావడానికి మాత్రం చాలా కష్టపడ్డాను అని శ్రేయాస్ అయ్యర్ వెల్లడించాడు. ఐపీఎల్, దేశవాళీ, వన్డే క్రికెట్‌లో రాణించిన శ్రేయాస్ అయ్యర్‌ను బీసీసీఐ పూర్తి స్థాయిలో గుర్తించకపోవడం బాధాకరం. ఐపీఎల్ తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఛాన్స్ ఇవ్వని బీసీసీఐ, ఆసియా కప్ 2025 స్క్వాడ్‌లో కూడా మొండిచేయి చూయించింది. శ్రేయాస్‌ను కావాలనే పక్కనబెడుతున్నారన్న విమర్శలు ఎక్కువవ్వడంతో.. ఆస్ట్రేలియా ఏతో జరిగే అనధికారిక నాలుగు రోజుల టెస్టు సిరీస్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేశారు.




# ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి టీమిండియా

### గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు

### తుది జట్టులో జితేశ్ శర్మకు అవకాశం దక్కేనా?

### కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే..!?

### ఆసియా కప్ పై టీమిండియా తీవ్ర కసరత్తు

ఆసియా కప్‌లో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశ ఎదురుకానుంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ ఒక స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. వరుణ్ చక్రవర్తి స్పిన్ బాధ్యతలు చేపట్టనుండగా, ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, శివమ్ దుబే కూడా జట్టులో స్థానం సంపాదించారు. సంజూ శాంసన్‌ను కాదని జితేశ్ శర్మకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు



చోటుచేసుకుంటున్నాయి.టీమిండియా మిస్టీరియస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కి మళ్లీ మొండిచేయే దక్కనుంది. ఆసియా కప్ టీమిండియా ఆరంభ మ్యాచ్‌లో ఊహించని మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌లో ఆడిన తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడిందే లేదు. అయితే, దుబాయ్ వేదికగా జరిగే ఆసియా కప్‌లో అయినా తన సత్తా చూపాలని కుల్దీప్ భావించినా.. ఇక్కడా నిరాశే మిగిలేట్టు ఉంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ కేవలం ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగాలని అనుకుంటోంది. ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ - యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌లో టీమిండియా స్పిన్ అటాక్‌లో వరుణ్ చక్రవర్తి ఒక్కడే ఉంటాడని తెలుస్తోంది. వరుణ్‌తో పాటు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా బౌలింగ్ చేయనున్నాడు. ఇంకా అవసరమైతే అభిషేక్ శర్మ సేవలు కూడా ఉపయోగించుకుంటామని బీసీసీఐ గతంలోనే చెప్పింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ 11లో ఉండడు అనే చెబుతున్నాడు. “అతను చాలా ప్రొఫెషనల్ అథ్లెట్. ఇంగ్లండ్ టూర్‌లో మ్యాచ్‌లు ఆడకపోయినా నిరంతరం కష్టపడ్డాడు. అతను తన శిక్షణలో దృష్టి పెట్టి, లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నాడు. ఇప్పుడు మన చేతిలో ఉన్నది ట్రైనింగ్ సమయంలో గడిపే ప్రతి




ఓవర్‌కి అర్థవంతమైన ఉద్దేశం ఇవ్వడం మాత్రమే” అని మోర్కెల్ అన్నాడు.టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో ఆల్‌రౌండర్లదే హవాగా మారింది. స్పిన్ ఆల్‌రౌండర్, పేస్ ఆల్‌రౌండర్లనే ప్లేయింగ్ 11లో ఎంపిక చేస్తున్నారు. కేవలం టీ20లే కాకుండా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా గంభీర్ ఇదే వ్యూహాన్ని అమలు చేసి వాషింగ్టన్ సుందర్‌కి ఛాన్స్ ఇచ్చాడు. ఆసియా కప్‌లో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌తో పాటు శివమ్ దుబేని మూడో ఆల్‌రౌండర్‌గా ఫిట్ చేస్తున్నారు. రవీంద్ర జడేజా టీ20ల నుంచి రిటైర్డ్ అయిన తర్వాత ఆ స్థానాన్ని దుబేతో ఫిల్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరగనున్న తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్‌ను పక్కనబెట్టి యువ ఆటగాడు జితేశ్‌ని బరిలోకి దింపాలని టీమిండియా చూస్తోంది. నెట్ సెషన్‌లో కనిపించిన దాని ప్రకారం జితేశ్‌తో ఎక్కువ కీపింగ్ ప్రాక్టీస్ చేయించారు. సంజూ ఓపెనర్ స్థానాన్ని శుభమన్ గిల్‌తో భర్తీ చేసి జితేశ్‌ను నెంబర్ 7లో ఆడించాలని గౌతమ్ గంభీర్ చూస్తున్నట్లు అర్థమవుతోంది. బౌలింగ్ విభాగంలో జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ మెయిన్ సీమర్లుగా రానున్నారు. మూడో పేసర్‌గా హర్షిత్ రాణా ఎంపికపై ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు. మొదటి మ్యాచ్ నుంచే రాణాని ఎంపిక చేయడం ఎందుకనే ఆలోచనలో బీసీసీఐ ఉంది. మొత్తం మీద ముగ్గురు సీమర్లు, ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో టీమిండియా రేపు యూఏఈపై బరిలోకి దిగనుంది.



# రుచిర పల్లియగురుగేవి చాలా తప్పుడు నిర్ణయాలే..!?

ఆసియా కప్ నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 09 నుంచి జరుగుతుంది. రాబోయే ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ కోసం ఆసియా క్రికెట్ కౌన్సిల్ మ్యాచ్ రిఫరీల జట్టును ప్రకటించింది. అనుభవజ్ఞులైన మ్యాచ్ రిఫరీలు రిచీ రిచర్డ్‌సన్, ఆండీ పైక్రాఫ్ట్ ఈ జట్టుకు నాయకత్వం వహిస్తారు. ఈ టోర్నమెంట్ యూఏఈలో జరుగుతుంది. ఆసియా కప్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ సెప్టెంబర్ 14న జరుగుతుంది.అంపైర్ల బృందంలో అనేక దేశాల నుంచి అనుభవజ్ఞులైన అధికారులు ఉన్నారు. భారతదేశం నుంచి వీరేంద్ర శర్మ, రోహన్ పండిట్ అంపైర్లుగా వ్యవహరిస్తారు. శ్రీలంక నుండి రవీంద్ర విమలసిరి, రుచిర పల్లియగురుగే జట్టులో చోటు దక్కించుకున్నారు. వీరితో పాటు, ఆఫ్ఘనిస్తాన్ నుంచి అహ్మద్




పక్తిన్, ఇజాతుల్లా సఫీ, పాకిస్తాన్ నుంచి ఆసిఫ్ యాకుబ్, ఫైసల్ అఫ్రిది, బంగ్లాదేశ్ నుంచి గాజీ సోహైల్, మసుదుర్ రెహమాన్ కూడా అంపైరింగ్ ప్యానెల్‌లో సభ్యులుగా ఉన్నారు.సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరగనున్న భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ఆండీ పైక్రాఫ్ట్‌కు మ్యాచ్ రిఫరీగా కీలక బాధ్యత అప్పగించారు. ఈ కీలక మ్యాచ్‌లో, రుచిర పల్లియగురుగే, మసుదుర్ రెహమాన్ ఆన్-ఫీల్డ్ అంపైర్లుగా ఉంటారు. వారు మ్యాచ్ సమయంలో మైదానంలో ప్రతి నిర్ణయాన్ని నిశితంగా గమనించాల్సి ఉంటుంది. రుచిర పల్లియగురుగే గురించి చెప్పాలంటే చాలా తప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో ప్రసిద్ధి చెందాడు.




2019 వన్డే ప్రపంచ కప్ సమయంలో, ఆస్ట్రేలియా వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చాలా తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడు. దీని కారణంగా వెస్టిండీస్ జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. గత సంవత్సరం శ్రీలంక వర్సెస్ భారత్ మధ్య జరిగిన వన్డే సిరీస్‌లోనూ తప్పుడు నిర్ణయాలు తీసుకున్నాడు. వీటిని సమీక్ష కారణంగా మార్చవచ్చు. ఇటువంటి పరిస్థితిలో, ఈ మ్యాచ్‌లో అతని ప్రవేశం ఏ జట్టుకైనా హానికరం అని నిరూపించవచ్చు. చాలా మంది అతన్ని స్టీవ్ బక్నర్ కంటే డేంజరస్‌గా ఉన్నాడంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ ఎల్లప్పుడూ ఆసియా జట్లకు ఒక ముఖ్యమైన వేదిక. ఈసారి ఈ టోర్నమెంట్ 2026 టీ20 ప్రపంచ కప్‌నకు ముందు జట్లకు వారి సన్నాహాలను అంచనా వేయడానికి గొప్ప అవకాశాన్ని ఇస్తుంది. ఆసియా కప్ కోసం టీమిండియా సెప్టెంబర్ 05న దుబాయ్ చేరుకుంది. ఇక్కడ భారత ఆటగాళ్ళు ప్రాక్టీస్ చేస్తున్నారు. సూర్య కెప్టెన్సీలో భారత జట్టు మొదటిసారి టోర్నమెంట్ ఆడబోతోంది.





# పల్లె వెలుగు బస్సుల కోసం విద్యార్థుల ధర్నా




చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న పెద్ద కాపర్తి గ్రామం సర్వీస్ రోడ్లు ఆర్టీసీ బస్సులు రావడం లేదంటూ విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత మూడు రోజులుగా హైదరాబాద్ నుండి నల్గొండకు తరచుగా వస్తున్న పల్లె వెలుగు బస్సులు నిధుల లేని కారణంగా నిలిపివేయడంతో గుండ్రంపల్లి, వెలిమినేడు, పెద్ద కాపర్తి గ్రామాల విద్యార్థులకు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు బస్సులు సమయానికి రాకపోవటం వల్ల తరగతులకు సమయానికి హాజరు కాలేకపోతున్నామని, పరీక్షల సమయంలో ఆలస్యం అవుతుందని దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని వాపోయారు. వెంటనే పల్లె వెలుగు బస్సులను పునరుద్ధరించాలని వేడుకుంటున్నారు. అనంతరం బస్ డిపో మేనేజర్ కి వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు సౌమ్య, నస్రీన్, సోనీ, అఖిల, శృతి తదితరులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తన కలిగిన పౌరుడిగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...

సూర్యాపేట,సెప్టెంబర్ 10 (అక్షర కలం ):



బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గురుపూజోత్సవం 2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడుగా ప్రయాణం మొదలుపెట్టి రాష్ట్రపతిగా, ఉపరాష్ట్రపతిగా, యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ గా ఎన్నో గొప్ప పదవులు పొంది ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు.జిల్లాలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లను ఎంతగానో పెంచారని అలాగే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఫలితాల్లో కూడా ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నారని ప్రోత్సహించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించేందుకు ఎప్పటికప్పుడు వారి సామర్థ్యాలు పెంచుకొని,నూతన భోధన పద్ధతులు నేర్చుకొని విద్యార్థులను నవీన సాంకేతిక వైపు ఆలోచించేలాతయారు చేస్తున్నారని తెలిపారు.విద్యార్థులు నిజజీవితంలో సైన్స్ యొక్క ఉపయోగాలు తెలుసుకొని ఆవిష్కారణత్మక ఆలోచనల వైపు ముందడుగు వేసే విధంగా అప్లికేషన్ మెథడాలజీని ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని సూచించారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ముందంజలోకి తీసుకొని రావాలని అలాగే విద్యార్థులకు ఏదైనా ఒక సబ్జెక్టు పై ఆసక్తి ఉంటే వారిని ఆ సబ్జెక్టుపై పూర్తి అవగాహన తెచ్చుకునే విధంగా తయారు చేయాలని సూచించారు.ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా గొప్పదని జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు ఉపాధ్యాయులు అహర్నిశలు కష్టపడుతున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.తదుపరి జిల్లాలో ఎంపికైన 40 మంది ఉత్తమ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలు అందజేశారు జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్,కోఆర్డినేటర్లు శ్రావణ్ కుమార్,రా ంబాబు,పూలమ్మ,జాతీయ అవార్డు గ్రహీత మారం పవిత్ర, రాష్ట్రీయ అవార్డు గ్రహీతలు చత్రు నాయక్, యల్లయ్య, కార్యక్రమం కి హాజరయ్యారు.

# గ్రంథాలయానికి పుస్తకాల వితరణ:



చిట్యాల : అక్షర కలం (ప్రతినిధి)

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన ఎన్నారైలు సంగిశెట్టి రవి మాధవి లు వారి అమ్మగారైన వజ్రమ్మ చేతుల మీదుగా చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన గ్రంథాలయనికి బుధవారం పుస్తకాలను అందజేశారు. గ్రంథ పాలకుడు సంధినేని అనిల్ కుమార్ కు ఆమె పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్, లైన్మెన్ సిల్వేరు లింగస్వామి, గంజి కృష్ణయ్య, తడక కృష్ణ, కేమా కృష్ణమూర్తి, కేమ కిషోర్, లక్ష్మి, కవిత, మంజుల పాల్గొన్నారు..

# శ్వాసకోశ వ్యాధికి అరుదైన శాస్త్ర చికిత్స

## – యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం, మమత హాస్పిటల్ రోడ్డు ప్రాంతానికి చెందిన 79 సంవత్సరాల వృద్ధురాలు మేదరపు జానికమ్మ శ్వాసకోశ వ్యాధి మరియు గుండె సంబంధిత సమస్యలు తీవ్రమైన పొడి దగ్గు , శరీర నొప్పులు , కరోనరీ ఆర్టరీ వ్యాధి , డయాబెటిస్ మెల్లిటస్ టైప్ 2 , రక్తపోటు మరియు బ్రోన్సియల్ ఆస్తమాతో సహా వివిధ అనారోగ్యాలతో బాధపడుతు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ ను సంప్రదించగా యశోద హాస్పిటల్స్ పల్మోనాలజీ బృందం అరుదైన శాస్త్ర చికిత్స అందించింది విజయవంతంగా ఆమె ప్రాణాలు కాపాడమని బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్లో సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ బి విశ్వేశ్వరన్ పేర్కొన్నారు . హాస్పిటల్ లో జాయిన్ అయిన అప్పటికి పేషేంట్ పరిస్థితి క్లిష్టంగా ఉందని , అధిక రక్తపోటు , కీటోన్లతో రక్తంలో చక్కెర స్థాయిలు అనియంత్రంగా మరియు హైపోకలేమియా సమస్యలు ఉన్నాయని , 2%ఐ% ఎకో, ఏ బి సి , సీటి థొరాక్స్ సహా అవసరమైన పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల పైభాగం మరియు నోడ్యులర్ పరేన్అమల్ అస్పష్టత రెండింటిలోనూ తేలికపాటి సెంట్రలోబ్యులర్ ఎంఫిసెమాటస్ మార్పులను ఇన్ఫెక్టివ్ కారణాన్ని సూచిస్తున్నట్లు వెల్లడించాలని అన్నారు . ఆమెకు అధునాతన పల్మనరీ మరియు కార్డియాక్ కేర్ అందించబడిందని ఇందులో ఐ వి యాంటీబయాటిక్స్ , నెబ్యులైజేషన్ , నాన్–ఇన్వాసివ్ వెంటిలేషన్ , హైపర్ టెన్షన్ కోసం ఎన్ టి జీ ఇన్ఫ్యూషన్ , ఇన్సులిన్ ఇన్ఫ్యూషన్ మరియు పొటాషియం కరెక్షన్ ఉన్నాయి అని , పల్మనాలజీ , కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ బృందాల నుండి మల్టీడిసిప్లినరీ మద్దతుతో , పేషేంట్ స్థిరమైన మెరుగుదల చూపించారు . మరియు ప్రస్తుతం క్లీనికల్గా స్థిరమైన , ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారు అని తెలిపారు . పేషేంట్ ఒకేసారి వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నందున ఈ కేసు సంక్లిష్టమైనదని . సకాలంలో చికిత్స అందించడం , అధునాతన పల్మనరీ కేర్ మరియు కార్డియాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్తో సహకార ప్రయత్నాల ద్వారా , మేము ఆమె పరిస్థితిని స్థిరీకరించగలిగాము . తీవ్రమైన అనారోగ్యం ఉన్న పేషేంట్లకు చికిత్స అందించడంలో బహుళ విభాగ విధానం యొక్క ప్రాముఖ్యత ఈ పేషేంట్ కోలుకోవడం ద్వారా తెలుస్తుందని అన్నారు . గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్ , సోమాజిగూడ మరియు మలక్పట్ , హైటెక్ సిటీ ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ . వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు . చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది . పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది . అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది . యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అధునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది . భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది . సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది .




# ఐద్వా ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 41 వర్ధంతి ఐలమ్మ ఆశయాలను సాధన కోసం పనిచేయాలి

## ఐదవ మండల కార్యదర్శి వేగినాటి మంగతాయారు జిల్లా నాయకురాలు దొండేటి సుగుణమ్మ పిలుపు




అక్షరకలం/ పాలేరు:

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ గారి 40వ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వేగినాటి మంగతాయారు దొండేటి సుగుణములు పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో విష్ణునూరు దేశముకు దొరలను ఎదిరించి బానిసత్వం నుంచి విముక్తి చేసిన యోధురాలని తెలంగాణలో భూస్వాముల వ్యతిరేకంగా సాగిన మహోద్యమంలో ఉద్యమం కొనసాగించి వీరనారీగా గుర్తింపు పొంది ధరలను గడిగడలాడించిన మహాయోధురాలని వారు కొరియాడారు ఈ యొక్క కార్యక్రమంలో బోడ రేణుక రావుల నాగలక్ష్మి ఉపేంద్ర శ్రీదేవి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పప్పుల ఉపేందర్ కొమ్ము నాగేశ్వరరావు రాజేషు బాబు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చిట్యాల ఐలమ్మ కి ఘన నివాళులు

అక్షర కలం/ భద్రాచలం ప్రతిని

ఈరోజు భద్రాచలం సాయిబాబా గుడి దగ్గర చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాయల శ్రీను ఆధ్వర్యంలో మన తెలంగాణ తల్లి వీర నారి చిట్యాల ఐలమ్మ నలభై వ వర్ధంతి కార్యక్రమాన్ని చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చాకలి కులస్తులు ఎస్సీ రిజర్వేషన్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలి అలానే భద్రాచలం నడిబొడ్డున వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి అలానే భద్రాచలంలోమూడువేల ఐదు వందల నుంచి ఇంచుమించుగా నాలుగువేల వరకు చాకల కులస్తులు నివసిస్తున్నారు కావున ఈసందర్భంగా చాకలి కులస్తులకు ఒక రజక కమ్యూనిటీ భవనం భద్రాచలంలో ఏర్పాటు చేయాలి అనిఈ విషయంపై గౌరవ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, గౌరవ ఎంపీ పోరిక బలరాం నాయక్ , గౌరవ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఆర్డీవో, ఎమ్మార్వో, మా చాకలి



కులస్తుల గురించి ఆలోచించాలని త్వరలోనే అందరికీ ఒక వినతి పత్రాన్ని కూడా మేము అందజేస్తాం రజక ఆడబిడ్డలు అన్నదమ్ములు మెచ్యూర్ ఫంక్షన్లు గాని పెళ్లిళ్లు గాని దశదినకర్మలు గాని చేసుకోవడానికి మాకు ఒక రజక కమ్యూనిటీ హాలు తప్పకుండా కావాలి అని డిమాండ్ చేస్తూ ప్రార్థిస్తున్నాము ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాయల శ్రీను, డాక్టర్: ఆర్ఎంపి.వెంకటేశ్వర్లు (వెంకట్ ) చీమకుర్తి వెంకటనారాయణ,వడ్లకుంట సూర్యనారాయణ, బాబాజీ, కల్లేపల్లి నాగరాజు,ముత్యాలు, ఎడారి శివకృష్ణ,భాస్కర్,భాను,అప్పనపల్లి శ్రీనివాస్,కట్టకింద సాయి, సారపాక నరసింహారావు,రమేష్,వీరబాబు, రావూరి కిరణ్, ఎడ్ల రమేష్, శ్రీను, రాయల మణికంఠ,ఎడారి సంతోష్, కట్ట కింద సాయి, పెద్ద ఎత్తున రజక ఆడబిడ్డలు బోడిశెట్టి వరలక్ష్మి, రాయల లక్ష్మి, ఎడారి గాయత్రి, నాంపల్లి శ్రావణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తక్షణమే మరమ్మత్తులు చేయాలి



అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి

వాజేడు నుండి భద్రాచలం వరకు రోడ్లు మొత్తం గుంతలు పడి బ్రిడ్జిలు కుంగిపోయి ఉన్నాయి తక్షణమే వాటికి మరమ్మత్తులు చేయాలని, కష్టాల్లో ఉన్న రైతులకు సరిపడ యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ లు చర్ల గాంధీ బొమ్మ సెంటర్ నుండి గుంపెనగూడెం వరకు భారీ బైకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి చర్ల తాసిల్దార్ కి వినతి పత్రం అందచేయడం జరిగిందిఈరోజు టిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వెంకటాపురం నుండి భద్రాచలం వరకు దాదాపుయాభైకి పైగా ఇసుక ర్యాంపులు నడుస్తున్న కారణంగా వేల ఓవర్ లోడ్ లారీలు వెంకటాపురం నుండి భద్రాచలం వరకు తిరుగుతున్న కారణంగా వెంకటాపురం మండలం యాకన్న గూడెం బ్రిడ్జి కుంగిపోయి గత మూడు నెలలుగా రాకపోకలు బంద్ అయి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టనట్టే వుంది అని అర్థం అవుతుంది అదేవిధంగా తక్షణమే నష్టపోతున్న రైతులకు యాభై వేల టన్నుల మెట్రిక్ యూరియాని అందించాలని అట్లాగే దెబ్బతిన్న రోడ్లను మొత్తం బాగు చేయాలని కుంగిపోయిన వంతెనల దగ్గర హై లెవెల్ వంతెనలు నిర్మించాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.డి.అజీజ్ ఎస్.కే.సాదిక్ డివిజన్ యూత్ నాయకుడు అనిల్ పోలూరి సుజాత బుద్ధ రాజు తెల్లం లక్ష్మీనారాయణ సూర్యనారాయణ రాజు బుల్లెబ్బాయి యూత్ అధ్యక్షుడు సతీష్ బి.సెల్.అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు ఎస్.సి.సెల్ అధ్యక్షుడు రాము కుక్కడపు సాయి సంతపూరి సతీష్ చందు మామిడి రాజు మైపా ఎడ్లరామదాసు కొమరయ్య అలవాల కృష్ణ సుధాకర్ కొంగూరి సోమరాజు సాంబ అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యత గల భోజనం అందించాలి



అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి

భద్రాచలం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు ను పాఠశాల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యత గల భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో పలు సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిఇరవైరెండునెలలు కావస్తున్న రాష్ట్రంలో కీలకమైన శాఖ విద్యాశాఖకు నేటికీ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో విద్యారంగం సమస్యలు అధికమవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి ఒదిలేసిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించి ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వంట బిల్డింగులు, గ్యాస్ సిలిండర్లలను, ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాము శ్రీకాంత్ హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో క్యాన్సర్ చికిత్స వార్డు ప్రారంభం..


సూర్యాపేట,సెప్టెంబర్ 10 (అక్షరకలం ):




సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో క్యాన్స ర్ చికిత్స వార్డును మంగళవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. జిల్లాలో క్యాన్సర్తో బాధపడుతున్న వారికి త్వరగా వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వార్డును ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఇకపై చికిత్స కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా ఇక్కడే ఉచితంగా వైద్యం, మందులు పొందవచ్చని సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక






# హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్లు- నిర్వహించనున్నట్టు- సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి.






# సల్మాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్

## కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు




బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ- చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు- సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# యాక్సిడెంట్ వార్తలు అబద్ధం: నటి కాజల్



అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్టులు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.



# ఎఐ సాయంతో అశ్లీల కంటెంట్

## హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్

బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆట ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్టు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు- హైకోర్టు తెలిపింది.

# బొడ్డు కృష్ణకు నివాళులర్పించి - ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ"



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంకు, చెందిన బొడ్డు కృష్ణ ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సలహామేరకు 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు "చల్లా కృష్ణ " మృతుల కుటుంబాని పరమర్సించారు , వారి మనస్సులో మనోదర్యాని నింప్పి బుధవారం"దశదిన కార్యక్రమానికి " తమ వంతు సాయంగా చల్లా కృష్ణ 5,000/ రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారికి ఎల్లప్పుడూ అన్ని వేళల కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రంలో "చల్లా కృష్ణ" టీమ్ డివిజన్ నాయకులు బంధు మిత్రులు పాల్గొని నివాళులర్పించారు.

# అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షుడు రాజీనామా



**మంగపేట, సెప్టెంబర్ 10 (అక్షర కలం ) :**

తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్ష పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు బానాల సతీష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో 2025 సెప్టెంబర్ 2 న తెలం గాణ అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీలో మండల ఉపాధ్యక్షునిగా బాణాల సతీష్ అనే నాకు పదవి ఇచ్చారు కానీ ఆ మండల కమిటీ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి అనుమతి లేకుండా వేయడంతో ఆ సంఘంలో పని చేస్తే క్రిమినల్ చర్యలు తీసు కోవటం జరుగుతుందని రాష్ట్ర కమిటి తెలిపినందున తాను ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు, తనకు తెలంగాణ అంబేద్కర్ సంఘం కమిటీకి ఎలాంటి సంబంధం లేదని బాణాల సతీష్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఐలమ్మ స్ఫూర్తితో పోరాడాలి




**మంగపేట, సెప్టెంబర్ 10 ( అక్షర కలం ):**

మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు ఎన్.ఎస్. ప్రసాద్, ఎల్.పి ముత్యాలు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని, నిజాం నిరంకుశ పాలనలో వారి ఆగడాలను వ్యతిరేకిస్తూ దగా పడుతున్న పేద ప్రజలకు అండగా తెలంగాణ సాయుధ పోరాటంలో నడుం బిగించిపోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తనతో పాటు ప్రజలు పండించిన పంటను కాపాడుకునేందుకు దేశముఖ్ గుండాలను ఎదిరిస్తూ, ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు నాయకుల అండతో పంటలను కాపాడుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గ్రామ గ్రామాల్లో చైతన్యాన్ని రగిలించి పోరాట స్ఫూర్తిని పెంపొందించి కీర్తి బావుటగా నిలిచిందని అన్నారు. ఆమె స్ఫూర్తితో అన్ని వర్గాలు తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, పోరాడితేనే హక్కులు సాధించుకుంటామని ఆనాడే ఐలమ్మ గారు నిరూపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేష్, చిరంజీవి, మండల రజక సంఘం నాయకులు నూతలకంటి రాజు, ఉపేందర్, రమణ, ఆటో సంఘం నాయకులు భద్రయ్య గ్రామ పంచాయతీ కార్మికులు ఎల్. పీ.రవి, యర్రయ్య, లక్ష్మి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

**అక్షర కలం/ సచివాలయం:**

నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ%ఢ%పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హెూం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.



# ట్రంప్ కు దాసోహమంటున్న మోడీ

**-సుంకం రద్దుతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం**

**-బలమైన రైతాంగ ఉద్యమాలే సాగుకు రక్ష**

**-ఎస్ కెఎం సదస్సులో వక్తలు**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆంక్షలకు మోడీ తలొగ్గి దాసోహమంటున్నాడని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు ఆరోపించారు. -వ్యవసాయ రంగ ఉత్పత్తులు ముఖ్యంగా పత్తి దిగుమతి పై సుంకాన్ని రద్దు చేయడం భారతదేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సదస్సు బుధవారం ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. రైతు సంఘాల నేతలు -దొండపాటి రమేష్, మాదినేని రమేష్, మలీదు నాగేశ్వరరావు, బజూరి రి వెంకట్రామిరెడ్డి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ సదస్సులో ఎస్ కెఎం నేతలు -మాట్లాడుతూ అమెరికాలో వ్యవసాయ రంగానికి 36 శాతం సబ్సిడీ ఇస్తున్నారని తెలిపారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై గతంలో 11 శాతం పన్ను-విధించే వారని ఇప్పుడు మోడీ సర్కార్ ఆ పన్నును ఎత్తివేయడంతో దేశ వ్యాప్తంగా పత్తి సాగు చేస్తున్న రైతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండన్నారు. దేశ వ్యాప్తంగా పత్తి ధరలు క్షీణించి పత్తి సాగు చేయాలంటే జంకే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పెట్టుబడి ఆధారంగా పత్తికి రూ.10076 ప్రకటించాలని ఆందోళనలు చేస్తున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోగా రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపించారు. పత్తి మొదటి రకానికి రూ.8210, -రెండవ రకానికి రూ.7710 ఇవ్వాల్సి ఉండగా బహిరంగ మార్కెట్లో ఆరువేలకు మించి కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. భారతదేశ వ్యాప్తంగా గణనీయంగా పత్తిని సాగు చేస్తున్నారని తెలంగాణలోనే సుమారు 50 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేస్తున్నారని ఎస్ కెఎం నేతలు తెలిపారు. రైతాంగం సాగు కలిసి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నా పట్టించుకోని మోడీ సర్కార్ వ్యవసాయ రంగ సబ్సిడీలను క్రమేపి తగ్గించిందని ఇదే -సమయంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కార్పొరేట్ రుణాలను రద్దు చేసిన ప్రభుత్వం రైతుల గురించి-మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. బలమైన రైతాంగ ఉద్యమాలు నిర్మించబడి ఆందోళనలు చేపడితేనే వ్యవసాయ రంగం పరిరక్షించబడుతుందని వారు -తెలిపారు. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 586 సంఘాలు వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి ఎకృషి చేస్తున్నాయని ఆ క్రమంలోనే సదస్సు నిర్వహించ బడుతుందన్నారు. సదస్సులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాగం హేమంతరావు, పర్స పద్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం కేంద్ర కన్వీనర్ కెచ్చల -రంగయ్య, ఏఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి. కోటేశ్వరరావు, రైతు సంఘాల ప్రతినిధులుకొండపర్తి గోవిందరావు బొంతు రాంబాబు, కోలేటి నాగేశ్వరరావు, వై. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు ముందు బైపాస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భారీ ప్రదర్శన నిర్వహించారు. పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, రద్దు చేసిన దిగుమతి సుంకాన్ని -పునరుద్ధరించాలని, వ్యవసాయోత్పత్తులన్నింటికి మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**పనులు సమాంతరంగా జరిగేలా చూసుకుంటూ పనుల్లో ఇంకా వేగం పెంచాలి**

**రాష్ట్రంలోనే ఆదర్శంగా నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఉండాలి**





- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి**

**నల్లగొండ,సెప్టెంబర్ 10 (అక్షర కలం)**

నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను బుధవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. పనుల పురోగతిపై ఆరా తీశారు. 25 ఎకరాల్లో అధునాతన హంగులతో,ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు. అందులో 1లక్ష 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అకడమిక్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్స్ నాలుగు బ్లాకులుగా నిర్మిస్తున్నామని అన్నారు.దీంతో పాటు స్టాఫ్ క్వార్టర్స్,డైనింగ్ హాల్,ఇతర నిర్మాణ పుట్టింగ్స్ పనులు సమాంతరంగా జరిగేలా చూసుకుంటూ పనుల్లో ఇంకా వేగం పెంచాలనీ నిర్మాణ సంస్థను ఆదేశించారు.ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ రెసిడెన్షియల్ స్కూల్ దోహదపడనుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణం జరగాలన్నారు.ఒకటో బ్లాక్ మొదటి స్లాబ్ అక్టోబర్ చివరి నాటికంటే ముందే పూర్తయ్యేలా పనిచేయాలని,రాష్ట్రంలోనే నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఆదర్శంగా ఉండాలని,అందుకు అనుగుణంగా అధికారులు,వర్క్ ఏజెన్సీ మనసుపెట్టి పనిచేయాలని మంత్రి సూచించారు. 9నెలల నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ మంత్రి స్పష్టం చేశారు.

# పేదలకు బ్యాంకులు ఉదారంగా రుణాలివ్వాలి

**రుణాల మంజూరీలో సామాన్యులకు వెసులుబాటు కల్పించాలి**

**ఈటల రాజేందర్, ఎంపీ, మల్కాజిగిరిలి**

**క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ కార్యాలయాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు గారితో కలిసి ప్రారంభించడం జరిగింది.**





**హైదరాబాద్: సెప్టెంబర్ 10 (అక్షరకలం ):**

పేదప్రజలకు, చిన్న వ్యాపారులకు బ్యాంకులు ఉదారంగా విరివిగా రుణాలు మంజూరు చేయాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సూచించరు. రుణాల మంజూరీలో సామాన్యులను బ్యాంకులు ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. విద్యా, వ్యవసాయ రుణాలతో పాటు చేతి వృత్తుల వారికి, చిన్న వ్యాపారస్తులకు, మహిళలకు ఎక్కువ రుణాలు ఇవ్వడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అన్ని రంగాల ఉత్పాదకతలో దేశం స్వయంసమృద్ధి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. బుధవారం నాడు హైదరాబాద్ లోని అమీర్ పేటలో ఔత్సాహిక వ్యాపారవేత్తలు పిట్టల కిరణ్, బొమ్మ శరత్ గౌడ్ స్థాపించిన క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ కార్యాలయాన్ని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాల వల్ల దేశంలో బ్యాంకింగ్ సేవలు విస్తృతమయ్యాయని, గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు సైతం బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. చేతి వృత్తుల వారికి, స్వయం ఉపాధి చేసుకునేవారికి, చిన్న వ్యాపారులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఆయా పథకాల ద్వారా వడ్డీ రాయితీలు కూడా అందిస్తున్నదని వివరించారు. మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా వంటి వాటి కింద ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు లక్షల కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేస్తూ దేశీయంగా పారిశ్రామిక ఉత్పాదకతను పెంచడంతో పాటు యువతకు ఉద్యోగావకాశాలకు కల్పిస్తున్నదని చెప్పారు. ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంచి బ్యాంకింగ్ వ్యవస్థను వారికి చేరువ చేయడానికి మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా మహిళలు వ్యాపారాలు చేసుకోడానికి బ్యాంకులు రుణాలు ఇవ్వాలని తెలిపారు.ప్రజలకు రుణాల పంపిణీపై శిక్షణ ఇచ్చి గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడాన్ని క్రెడినోవా ఫిన్ టెక్ సంస్థ లక్ష్యంగా పెట్టుకోవడం సంతోషకరమని ఈటల రాజేందర్ అన్నారు. కొత్తగా వ్యాపారాలు చేసుకునే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా రుణాలు మంజూరు చేయించేందుకు క్రెడినోవా సంస్థ పని చేయాలని సూచించారు. యువతకు ఆర్థిక సాధికారత కల్పించడానికి తోడ్పాలని తెలిపారు.



# మాటే మంత్రం .. మనసే తంత్రం .. క్షణికావేశంలో ఆత్మహత్యలు జరగవు.

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

మాటే మంత్రము.. మనసే తంత్రము అన్నాడో కవి. అవును మాట్లాడగలిగితే ఎంత పెద్ద సమస్య అయినా తీరిపోతుందంటారు మానసిక నిపుణులు. మనసులో బాధల్ని భయాల్ని ఆత్మీయులతో పంచుకున్నప్పుడు దొరికే స్వాంతనతో మనసే తంత్రాల్ని యంత్రాంగాన్ని సృష్టించుకోగలదు. అప్పుడు మనిషి తీసుకునే క్షణికావేశ నిర్ణయాలు ప్రతికూల పరిస్థితులపై మోగించే సమరశంఖం కాగలవు. నేడు మనచుట్టూ, మనతో పాటు జీవించే ఎంతో మంది తెలిసో తెలియకో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వారు పోయాక అయ్యో ఎంతపనయిందే .. కనీసం మనకయినా వారి బాధ తెలిసి ఉంటే కాపాడుకోగలిగేవాళ్ళం అని బాధపడుతుంటాం. కానీ నిండు ప్రాణం పోయాక కన్నీటి చుక్కలు రాల్చడం కంటే, బతికి ఉన్నప్పుడే వారి బాధను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తే.. పరిస్థితి చేయిదాటిపోయేలా ఉంది అనిపించినప్పుడే మానసిక వైద్యుల్ని సంప్రదించేలా ప్రోత్సహిస్తే .. కనీసం వారిలో తాత్కాలిక ధైర్యం నింపే ప్రయత్నం చేసి నేనున్నాననే భరోసా కల్పిస్తే.. ఓ ప్రాణాన్ని కాపాడిన వారమవుతాం. ఇక్కడ చేయాల్సింది ఒక్కటే ! మన చుట్టూ ఉన్న ఎవరైనా కష్టాల్లోనో , ఇబ్బందుల్లోనో ఉన్నారని మన దృష్టికి వస్తే వాళ్ళు ఆత్మహత్యల వరకు వెళ్తారేమో అనే అనుమానం కలిగిన మరుక్షణం వారికి సరైన కౌన్సిలింగ్, ఇప్పించాలని, అదీ సరిపోని పరిస్థితుల్లో మానసిక వైద్యుల్ని సంప్రదించేలా చొరవ చూపాలని సీనియర్ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు సూచిస్తున్నారు. నేడు




ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన దక్ష న్యూస్ తో మాట్లాడుతూ ఇంకా ఏం చెబుతున్నారో చూద్దాంమారుతున్న కాలంతో పాటూ మనమూ మారుతున్నాం. మారాలి.. అది అవసరం కూడా. కానీ ఆ మార్పు ఎలా ఉండాలన్న అంశం పై అందరూ ఆలోచించాలి. ఓ 40 ఏళ్ల వెనక్కి వెళితే పుస్తక పఠనం కొందరికి హాబీ అయితే కొందరికి వ్యసనంలా ఉండేది. నవలలు చదవడంలో ఉండే థ్రిల్ కొందరిని పుస్తకాల పురుగులా మార్చేది. ఆరోజుల్లో పెద్దవాళ్ళు వీడు పుస్తకాల పురుగురా చదివి చదివి వీడు పిచ్చివాడయ్యేలా ఉన్నాడు అనడం తరచు వినిపించేది. తర్వాత టీవీ లు వచ్చాయి, సెల్ ఫోన్ లు వచ్చాయి, ఇంటర్ నెట్ వినియోగం పెరిగింది. కాలంతో పాటూ వచ్చే మార్పుల్ని అందివస్తున్న సాంకేతిక వనరుల్ని అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాల్సిన మనిషి ఇప్పుడు అదే సాంకేతికతకు బానిస అయిపోయి అనవసర విషయాల పట్ల శ్రద్ధ చూపించడం తోనే సమస్య మొదలవుతోంది. ఒక మనిషి సాంకేతికతను ఉపయోగించుకొని తన సామర్థ్యాన్ని మెరుగు పరుచుకుంటూ వాస్తవాల్ని గ్రహించుకుంటూ, ముందుకు వెళ్తే అభివృద్ధి. అదే మనిషి టెక్నాలజీని కాలక్షేపానికి మాత్రమే పరిమితం చేసి సమయాన్ని సద్వినియోగం చేసుకోకుండా భ్రమల్లో బతికితే అదే పతనానికి నాంది. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక ప్రపంచమే గుప్పెట్లోకి వచ్చేసింది. ఒకప్పుడు పత్రికలు చేతిలోకి తీసుకుంటే తప్ప ఎక్కడ ఏం జరుగుతుందో తెలిసేది కాదు. కానీ నేడు ప్రపంచం నలుమూలలా జరిగే విషయాలు క్షణాల్లో కళ్ళకు కట్టినట్లు చూస్తున్నాం. సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయి. ఏ దేశం ప్యాషన్ ను అనుసరించాలో తెలియక యువత వెర్రితలలు వేస్తోంది. దాంతో ఖర్చులు పెరుగుతున్నాయి. అమ్మాయిలు బాయ్ ఫ్రెండ్ ను కలిగి ఉండడం ప్రెస్టేజ్ అనుకుంటున్నారు. అబ్బాయిలు గర్ల్ ఫ్రెండ్ ను మెయింటైన్ చేయడానికి ఈజీ మనీ కోసం ఇంటర్నెట్ లో వెదుకుతున్నారు. గేమ్ యాప్ లు .. నష్టపోయాక అప్పులు కట్టేందుకు లోన్ యాప్ లు, అవి తీర్చలేక పరువు పోతుందని చివరికి ఆత్మహత్యలు ఇవి చివరికి జరిగేది. అమ్మాయిలు ఆకర్షణల్లో పడి, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ పరిచయాలతో మోసపోయినా, చదువును కెరీర్ ను నిర్లక్ష్యం చేసి తీవ్రంగా నష్టపోయినా ప్రాణాలమీదకే తెచ్చుకుంటున్నారు. చాలా మంది క్షణికావేశంతో బలవన్మరణాలకు పాల్పడుతున్నారని భావిస్తారు. అది పూర్తిగా నిజం కాదు. ఎక్కువ కేసుల్లో అన్ని దారులు మూసుకుపోయాయని భావించినప్పుడు మాత్రమే, భయాందోళనల్లో పక్కా ప్లాన్ తోనే బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కుటుంబ సభ్యులు అలాంటి వారిని గమనించి ధైర్యం చెపితే ప్రయోజనం ఉంటుంది. విదేశాలతో పోలిస్తే మన దేశంలో కుటుంబ వ్యవస్థ ఇంకా మిగిలే ఉంది. మన చుట్టూ మాట్లాడేవారు, కనీసం ధైర్యం చెప్పేవారు ఉన్నారు. అదే విదేశాల్లో అయితే అక్కడ సరైన కుటుంబ వ్యవస్థ లేకపోవడంతో ధైర్యం చెప్పేవారు లేక ఆత్మహత్యలను ఆశ్రయించాలని భావించిన వారు సైతం మానసిక వైద్య నిపుణులను సంప్రదిస్తున్నారు. దాంతో ఒకప్పుడు గణనీయంగా ఉన్న ఆత్మహత్యల సంఖ్య తగ్గుతూ వస్తోంది. కానీ మన దేశంలో అవగాహన లేకపోవడంతో అనర్థాలు జరుగుతున్నాయి. మానసిక వైద్య నిపుణులు కూడా తమ వద్దకు వచ్చిన పేషంట్లతో మనసు విప్పి మాట్లాడించే ప్రయత్నం చేయాలి. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన పేషెంట్ కి వచ్చిందని అర్థమైనప్పుడు ఆ విషయం పేషెంట్ ను అడగడంలో సందేహించకూడదు. ఆత్మహత్యల గురించి మాట్లాడుకునే పరిస్థితి ఉంటే పేషెంట్ కండిషన్ ను బట్టి అతడి మానసిక పరిస్థితిని నియంత్రించే మందులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయిటెన్షన్ తగ్గించుకునేందుకు ఇలా చేయండి..ఱఏదైనా పరిస్థితులవల్ల మీరు భయాందోళనకు లోనట్లయితే ఇలా చేయండి.



ఈ సమస్యకు పరిష్కారమే లేదా అని ఆలోచించండి.

ఱఎవరైనా ఈ సమస్య నుంచి మిమ్మల్ని బయటపడవేసేవారు ఉన్నారేమో గుర్తు చేసుకోండి..ఱఏం మార్గం తోచనప్పుడు మీ ఆలోచనలకు కాసేపు ఫుల్ స్టాప్ పెట్టి మీ మనసును ఆలోచనల నుంచి డైవర్ట్ చేసుకునే ప్రయత్నం చేయండి..

ఱవాకింగ్ కి వెళ్ళండి. వ్యాయామం చేయండి. మీకు ఇష్టమైన సంగీతం వినండి. లేదా ఏదైనా మంచి సినిమా చూడండి. ఇలా మీ మనసును వేరే వైపు మళ్ళించుకోగలిగినట్లయితే మీకు పరిష్కారం దానంతట అదే స్ఫూర్తిస్తుంది.

లేదా కుటుంబ సభ్యుల సలహాలు సూచనలు తీసుకోండి..

మానసిక వైద్యుడిని సంప్రదించండి.

**- డాక్టర్ కంభంపాటి నారాయణరావు,**
**మానసిక వైద్య నిపుణులు**
**రాష్ట్ర మానసిక వైద్య నిపుణుల సంఘం అధ్యక్షులు..**
**ఖమ్మం జిల్లా ఐఎంఏ ప్రెసిడెంట్**

# పోరాటస్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ...

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి- ముదిగొండ సొసైటీ చైర్మన్ యలగొండస్వామి..

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీర వనిత చాకలి ఐలమ్మ నిలుస్తారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలిగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బీసీ సంఘ నాయకులు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఎల్లగొండ స్వామి, నారాయణ వరపు శ్రీనివాసరావు, కొత్తగాండ్ల శ్రీలక్ష్మి, జక్కుల వెంకట రమణ, తంబారపు బ్రహ్మం, పరిగల కృష్ణవేణి, సటు వెంకటేశ్వర్లు, మాచర్ల యాలాద్రి నగేష్, మసనం శివరామకృష్ణ, ఎం. వెంకటప్పయ్య, బి. బాలకృష్ణ, బి. కృష్ణ, జి. వీరయ్య, జి. శ్రీనివాస్, జి. యల్లేశ్వరరావు, పిండిప్రోలు రామ్మూర్తి, శివరామకృష్ణ, ఎం. శ్రీనివాసరావు, పి. కృష్ణయ్య, మిట్టపల్లి శంకర్, గోనెల శివప్రసాద్, గోనెల రవిశంకర్, దాసరి నాగేశ్వరరావు, కె. గోవిందరావు, కె. కొండల రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మధిర నియోజకవర్గంలోని 5 మండలాల్లో పైలెట్ ప్రజావాణి అమలుకు చర్యలు**

**మండల స్థాయిలో ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు స్వీకరణ**

**ప్రతి దరఖాస్తుకు తీసుకున్న చర్యలపై 30 రోజులలో రిపోర్ట్ అందించాలి**

**ప్రతి నెల మండల స్థాయిలో పైలెట్ ప్రజావాణి దరఖాస్తులపై పబ్లిక్ హియరింగ్**

**మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారితనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక టి.టి.డి.సి. మీటింగ్ హాల్ లో మధిర నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో చేపట్టనున్న పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై బుధవారం అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన పైలెట్ ప్రజావాణి కార్యక్రమం తరహాలో మధిర నియోజకవర్గం పరిధిలోని 5 మండలాలలో పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. పైలెట్ ప్రజావాణి కార్యక్రమం అమలులో అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సానుకూలంగా ఉన్న ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని, మనం చేయలేని దరఖాస్తులకు తప్పనిసరిగా కారణాలు తెలియజేస్తూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలోనే ప్రజలకు సమస్యలు పరిష్కారం కావాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో ఐ.ఫ్.సి. (ఇన్ఫర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్) ద్వారా దరఖాస్తులు తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఱస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పైలెట్ ప్రజావాణి కార్యక్రమం క్రింద మండల కేంద్రంలోని ఐ.ఎఫ్.సి. సెంటర్ లో సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి రశీదు అందించడం జరుగుతుందని, ఆన్ లైన్ ద్వారా కూడా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఐఎఫ్సి సెంటర్ ద్వారా దరఖాస్తుల స్థితిగతులను కూడా తెలుసుకోవచ్చని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో దరఖాస్తుల స్టేటస్ సంబంధించిన సమాచారం అందుతుందని అన్నారు. ఐ.ఎఫ్.సి. ద్వారా దరఖాస్తులు సంబంధిత అధికారులకు పైలెట్ ఐటీ సిస్టం ద్వారా చేరుతాయని అన్నారు. ప్రతి నెల మండల స్థాయిలో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ప్రజావాణి దరఖాస్తుల స్థితిగతులపై వచ్చే ఫిర్యాదులకు వెంటనే సంబంధిత అధికారులు సమాధానం చెబుతారని, మండల స్థాయి అధికారులంతా పబ్లిక్ హియరింగ్ కు హాజరు అవుతారని తెలిపారు. పైలట్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సంబంధిత అధికారులు 30 రోజులలో రిపోర్టు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. పైలెట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, ఎస్.ఓ.పి. లపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సఫర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, మధిర నియోజకవర్గ 5 మండలాల అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు కరీనా, శ్రీహర్ష, అఖిల్ సూర్య, రైతు స్వరాజ్య వేదిక, కిసాన్ మిత్ర, ఏఎస్ డిఎస్, జాగృతి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రభుత్వ మెడికల్ కళాశాల సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి**

**మెరుగైన వనరుల ఏర్పాటుతో ఖమ్మం నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు**

**అత్యాధునిక వసతులతో సుమారు 21ఎకరాలలో ఖమ్మం యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం**

**ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు, యంగ్ ఇండియా స్కూల్ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం అర్బన్ పరిధిలోని బల్లేపల్లిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మితమవుతున్న నూతన మెడికల్ కళాశాల భవనం, మెడికల్ కళాశాల విద్యార్థుల (బాలబాలికలు), ప్రొఫెసర్ల వసతి గృహాలు, భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య కళాశాలలో కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుసంధానం రోడ్డులు, ప్రహారీ గోడ, ప్రధాన రహదారిలో అర్చీ ఏర్పాటు ను చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కళాశాల భవనం, హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. అంతకు ముందు ఖమ్మం నియోజకవర్గం కు కేటాయించిన యంగ్ ఇండియా స్కూల్ ప్రతిపాదిత స్థలం ను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ మ్యాప్ లను, నిర్దేశిత స్థలం ను మొత్తం తిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు 21 ఎకరాల భూమిలో 3000 మంది విద్యార్థులకు అనువైన అధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, రఘునాధపాలెం తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40 వర్ధంతి....



**ఆమనగల్లు, సెప్టెంబర్,10 (అక్షర కలం):**

ఆమనగల్లు లో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40 వర్ధంతిని బుధవారం ఆమనగల్లు లో మండల పరిషత్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సంఘ సేవకులు పాపశెట్టి రాము, రజక సంఘం అధ్యక్షుడు నాగిల్ల జగన్, అంజయ్య, నరసింహ, రమేష్ కృష్ణయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సూరవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ...



**నల్లగొండ సెప్టెంబర్ 10 (అక్షర కలం )**

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్లో గల %+ూ% గార్డెన్స్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారి అధ్యక్షతన జరిగిన సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సూరవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు.

# వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ, సెప్టెంబర్ 10 (అక్షర కలం )**

భూమికోసం వెట్టిచాకిరి, విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో గల క్యాంపు కార్యాలయం( ఇందిరా భవన్) లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమికోసం, భుక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తల లక్ష్మారెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో ఎం వి గోన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు.

**అక్షర కలం కొండ మల్లెపల్లి.**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతివేడుకలను కొండమల్లేపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రజక సహకార సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నేతలు, ఐలమ్మ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రమటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మఅని,హక్కుల కోసం కొట్లాడే వారికి వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని,ఐలమ్మ చరిత్ర నేటితరం మహిళలకు దిక్సూచి అని,ఆమెను గుర్తు చేస్తూ వారి సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి,పీఏపల్లి మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహా, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు రామావత్ లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ జగన్,మాల్ మార్కెట్ డైరెక్టర్ కె. వెంకటేష్, అందుగులలింగయ్య,బిజెపి మండల అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్,శాలివాహన సంఘం నాయకులు ఎరుకొండ రాము, వరికుప్పల శ్రీను, రజక సంఘం అధ్యక్షులు భూతరాజు సైదులు,గౌరవఅధ్యక్షులు భూతరాజు సత్తయ్య స్వామి, ఉపాధ్యక్షులు భూతరాజు దాసు, ప్రధాన కార్యదర్శి భూతరాజు కుమార్,సైదులు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ మైదానం ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన ఎస్పీ...



- మానసిక ఉల్లాసం కోసం క్రీడలు కీలకం...

- మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు....





**మెదక్, సెప్టెంబర్ 10 (అక్షర కలం):-**

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో క్రికెట్ మైదానం ఏర్పాటు పనుల శంకుస్థాపన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు కీలకమని పేర్కొన్నారు. విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడంలో, క్రమశిక్షణ, జట్టు భావన, ధైర్యం పెంపొందించుకోవడంలో క్రీడల ప్రాధాన్యం అపారమని ఆయన తెలిపారు. పోలీస్ శాఖలోని యువ సిబ్బంది ప్రతిభను వెలికితీయడానికి మరియు క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఈ క్రికెట్ మైదానం అనుకూలంగా ఉపయోగపడుతుందని ఎస్పీ గారు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా పోలీస్ కుటుంబ సభ్యులు కూడా ఈ మైదానాన్ని వినియోగించుకునే అవకాశం కల్పించబడుతుందని చెప్పారు. భవిష్యత్తులో ఇతర ఆటల కోసం కూడా వేదికలు ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ , సి.ఐలు రాజశేఖరరెడ్డి, సందీప్ రెడ్డి , ఆర్ లు శైలెందర్, రామకృష్ణ ఆర్ఎస్. ఐ నరేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించాలి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .



**నల్గొండ, సెప్టెంబర్ 10 (అక్షర కలం)**

బుధవారం నల్గొండ జిల్లా, చిట్యాల మండలం పెదకాపర్తి వద్ద ఉన్న హెటిరో కంపెనీ అనుబంధ సంస్థ "దశమి లాబ్స్ ఫార్మా" కంపెనీలో వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతారని అయితే వాటిని సంరక్షించకపోవడం వల్ల అవి ఎండిపోతాయని, అలా కాకుండా నాటిన ప్రతి మొక్కను కాపాడాలని, అందుకు నిరంతరం మొక్కలకు నీరందించాలని అవసరమైతే డ్రిప్ సౌకర్యం ద్వారా నిరందించాలని, లేదా ట్యాంకర్ ద్వారా నీరు పోయాలని సూచించారు. దశమి ఫార్మాస్యూటికల్ ల్యాబ్ ఆవరణ బాగుందని, పర్యావరణాన్ని కాపాడడానికి చేస్తున్న కృషిని ఆమె అభినందించారు .మొక్కలు నాటడంతోపాటు ,ఫ్యాక్టరీలో పనిచేసే సిబ్బంది, బయట వ్యక్తులు భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని, తప్పనిసరిగా పారిశ్రామిక భద్రతకు సంబంధించిన నియమ, నిబంధనలను పాటించాలని చెప్పారు. అవసరమైతే కంపెనీలో అందుబాటులో ఉన్న స్థలంలో మియావాకి తరహాలో చిట్టడవులు అభివృద్ధి చేయాలని సూచించారు. భవిష్యత్తులో నల్గొండ లాంటి ప్రాంతానికి ఇలాంటివి ఎంతగానో అవసరం అవుతాయని,ఇందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి , జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జానయ్య దశమి సంస్థ ప్రతినిధులు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకన్న, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు.

# ఎక్కువ మందికి సహాయం అందించేలా మండలాధికారులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి...

**నల్గొండ, సెప్టెంబర్ 10 (అక్షర కలం )**



బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వచ్చిన దరఖాస్తులు, పిఓబి భూములకు సంబంధించిన కేసులను పరిశీలించారు.

మండలం లో అన్ని గ్రామాల వారిగా ఏప్రిల్ 2017 నుండి మరణించిన వారి వివరాలను తెప్పించుకుని అందులో నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు చనిపోయిన అలాంటి వారి వివరాలు సేకరించి సంబంధిత కుటుంబ సభ్యుల సహకారంతో మరణ ధ్రువీకరణ పత్రము, ఆధార్, ఇతర ధృపత్రాలను జత చేసి జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను పంపించాలని అన్నారు. ఒకేసారి చనిపోయిన పెద్ద ఇంటి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం వస్తున్నందున ఎక్కువ మందికి సహాయం అందించేలా మండలాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్కనే ఉన్న నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి తో మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లు పరిశీలించి ఆన్ లైన్ ద్వారా పంపించాలని చెప్పారు . అనంతరం జిల్లా కలెక్టర్ పిఓపి కేసులు, ఇతర భూములకు సంబంధించిన కేసులను పరిశీలిం చారు. తహసిల్దార్ కృష్ణ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అగ్గి బరాట కామ్రేడ్ ఐలమ్మని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర కొనియాడారు. సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్లో ఐలమ్మ వర్ధంతి జరిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు కేశగాని ఉపేంద్ర అధ్యక్షతన జరగగా కే నరేంద్ర మాట్లాడుతూ నైజాముకు వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని భవిష్యత్తు భారత విప్లవానికి ఆ పోరాటం మార్గదర్శకమని ఆ పోరాటం తర్వాతనే భారతదేశంలో భూసంస్కరణలు అనే అంశం తెరపైకి వచ్చిందని ఇష్టం లేకున్నా భూస్వామ్య బూర్జువా పాలకులు భూములు పంచవలసి వచ్చిందని విసనురు దొరకు వ్యతిరేకంగా పోరాడి తన భూమిని దక్కించుకున్న చిట్యాల ఐలమ్మ కు ఆ ధైర్యాన్ని తెగువను ఇచ్చింది ఎర్రజెండా అని ఐలమ్మ పోరాటం అందుకు ఆదర్శమని రాచరికానికి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రజలకు స్ఫూర్తినిచ్చిన పోరాటం ఐలమ్మదని అందుకే ఆమె జీవితం ధన్యమని కే నరేంద్ర తెలిపారు. భవిష్యత్తులోనూ ఆమె పోరాటం నిలుస్తుందని ఆమె బాటలో పయనించి నేడు పాలకులు అవలంబిస్తున్న కుల మత ప్రాంత విభజన రాజకీయాలకు మోసపోకుండా ప్రజలను చైతన్య పరిచి ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలపై పోరాడటమే ఆయిలమ్మకు ఇచ్చే నిజమైన ఇవ్వాలి అని నరేంద్ర పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, మండల కమిటీ సభ్యులు ఎం ఏకాంబరం, సీనియర్ నాయకులు కే రామ్మూర్తి, ఎజు రత్నం, రాకూరి, రమేష్, కే నీలిమ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# జర్నలిస్టుల సమస్యల సాధనకు నిరంతరం పోరాటం చేద్దాం .

### టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ,





అక్షర కలం /ప్రతినిధి :

జర్నలిస్టుల సమస్యల సాధనకు టిడబ్ల్యూజే ఎఫ్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిపూర్ణం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన టిడబ్ల్యూజేఎఫ్ తాలూకా కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల సాధనకై సంఘం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు . కొల్లాపూర్ నియోజక వర్గంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు 30 రోజులు సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేయడం అభినందనీయమన్నారు. ఇండ్ల స్థలాలు సాధించేంతవరకు రాష్ట్ర కమిటీ మీకు సంపూర్ణ మద్దతుగా ఉంటూ మీరు చేసే పోరాటాలకు మద్దతిస్తామ న్నారు. జర్నలిస్టులు వృత్తిపరంగా చిత్తశుద్ధితో పనిచేస్తూ సంఘానికి వారి సమయం కేటాయించాలన్నారు. అనంతరం కొల్లాపూర్ టి డబ్ల్యూ జే ఎఫ్ తాలూకా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రారంభించుకున్న కార్యాలయాన్ని అంతరాలు లేకుండా కొనసాగించాలని తీర్మానించుకోవడం జరిగింది .అదేవిధంగా తాలూకా కమిటీ సభ్యులు కార్యాలయ నిర్వహణ బాధ్యతలు చూసుకోవాలని తీర్మానించడం జరిగింది. కొల్లాపూర్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు సాధన కోసం కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగించాలని తీర్మానించడం జరిగింది. జర్నలిస్టుల సమస్యల సాధనకై పోరాటం చేయడానికి కమిటీ అందుబాటులో ఉండాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్రం, తాలూకా అధ్యక్షులు జలకం మద్దిలేటి ,తాలూకా ప్రధాన కార్యదర్శి బచ్చలకూర కురుమయ్య ,కోశాధికారి స్వామి ,కమిటీ సభ్యులు సురేందర్ ,మల్లేష్, రమణ ,రామకృష్ణ ,రవి ,కేశవులు ,శివ, గోవిందు, రమేష్ ,ఉస్మాన్ అలీ, సయ్యద్, విశ్రాంత ఉపాధ్యాయులు సురేందర్, మాజీ మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ...




నల్లగొండ,సెప్టెంబర్,10( అక్షర కలం )

సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో కార్యక్రమం...ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు..నేతలు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు...

# సూర్యాపేట జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ గా కొలనుపాక సీతారామారావు .

### ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

సూర్యాపేట, సెప్టెంబర్ 10 (అక్షర కలం ):



నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కే. సీతారామారావును రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ సూర్యాపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 377 ను విడుదల చేస్తూ సూర్యాపేట జిల్లాలో ఖాళీగా ఉన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ పోస్టులో కే. సీతారామారావు ను బదిలీ పై నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీతారామారావు నల్గొండ జిల్లాలో స్పెషల్ కలెక్టర్ (ఐ %ఎ% క్యాడ్ ) గా విధులు నిర్వహిస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు సమాజంలో మార్పు తెచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







సూర్యాపేట,సెప్టెంబర్, 10 (అక్షర కలం ):

బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రైతాంగ పోరాటంలో భాగంగా, అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి చాకలి ఐలమ్మ పోరాటం చరిత్రలో నిలబడిపోతుందనిఆమె త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరానికి దిశానిర్దేశం చేస్తాయని అన్నారు గతంలో సమాజంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వాటి నుంచి బయటికి రావటానికి మహనీయులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారని అట్టి విషయాలు భావితరాలకు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు. డి బి సి డి ఓ నరసింహారావు, డిపిఓ యాదగిరి ,డీఎస్ డి డివో దయానందరాణి, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, బీసీ సంఘం నాయకులు చల్ల మల్ల నరసింహ,బంటు కృష్ణ,మల్లికార్జున్ వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య,పద్మ, శ్రీదేవి, ఎంఆర్పిఎస్ నాయకులు చిన్న శ్రీరాములు, అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి....

### - చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకం...

### - జీవితం నేటి తరాలకు మార్గదర్శకం...

### - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

మెదక్, సెప్టెంబర్ 10 (అక్షరకలం):-

మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ40 వ వర్ధంతికార్యక్రమాన్ని జిల్లా బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.చిట్యాల చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ కలక్టరేట్ ఏ ఒ సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ40 వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.చిట్యాల చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ కలక్టరేట్ ఏ వో యూనస్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ సంగుస్వామి, బి.సి. సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, సహాయ





వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీ గంగా కిషన్, కార్యాలయ సిబ్బంది తో కలిసి కలెక్టర్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివి అన్నారు. ఆమె స్ఫూర్తి తో సబ్బండ వర్గాల సంక్షేమం, మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, రజక సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ సంగుస్వామి, బి.సి. సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, సహాయ వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీ గంగా కిషన్, కార్యాలయ సిబ్బంది తో కలిసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివి అన్నారు. ఆమె స్ఫూర్తి తో సబ్బండ వర్గాల సంక్షేమం, మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, రజక సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సృజనాత్మకతను ప్రోత్సహించడం.... - మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్...

మెదక్, సెప్టెంబర్ 10(అక్షర కలం):-

తరగతి గదుల్లో బోధన నాణ్యతను మెరుగుపరచడం.జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాల యందు జిల్లాస్థాయి ఎఫ్



ఎల్ ఎన్ - టి ఎల్ ఎం మేలాను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయుల సృజనాత్మకతను ప్రోత్సహించడం, తరగతి గదుల్లో బోధనా నాణ్యతను



మెరుగుపరచడం కొరకు బోధన అభ్యసన మేళను నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాల యందు జిల్లాస్థాయి ( ఎఫ్ ఎల్ ఎన్ )ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి ( టిఎల్ ఎం ) టీచర్ లెర్నింగ్ మెటీరియల్ బోధన అభ్యసన మేళను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఈ రకమైన బోధన అభ్యసన సామాగ్రిని రూపొందించుకొని బోధించినట్లయితే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుంది చదవడం, రాయడం, సంఖ్యా భావన, చతుర్విద ప్రక్రియలు మరియు పరిసరాల విజ్ఞానం వంటి అమూర్త భావనలను సులువుగా నేర్చుకోవడం ద్వారా అవగాహన పొందడం జరుగుతుందన్నారు ఫలితంగా విద్యార్థుల యొక్క హాజరు శాతం మెరుగై చదువులో ముందంజలో ఉంటారన్నారు జిల్లావ్యాప్తంగా 21 మండలాల నుండి ఒకటి నుండి ఐదు తరగతులు బోధించే ఉపాధ్యాయులు ఈ మేళాలో పాల్గొన్నారు వీరంతా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు ఇందులో నుండి ఒక సబ్జెక్టు నుండి ఇద్దరిని మొత్తం ఎనిమిది మంది ఉపాధ్యాయులను అక్టోబర్ మొదటి వారంలో నిర్వహించే రాష్ట్రస్థాయి మేళా యందు పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. పాల్గొన్న ప్రదర్శనల సంఖ్య 1. ఇంగ్లీష్ (58) 2.తెలుగు(55) 3. పరిసరాల విజ్ఞానం (38) 4. గణితం (57) ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఎఎస్ఓ నవీన్ మండల విద్యాధికారులు శంకర్, ప్రతాపరెడ్డి ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





అక్షరకలం
APTELRNI No. 2009/27246

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం....



**నల్లగొండ,సెప్టెంబర్ 10 (అక్షర కలం ):**

భారత ప్రధాన మంత్రి జి.ఎస్. టి. పన్నులు భారీగా తగ్గించినందుకు బిజెపి మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు మండల ఇంచార్జి గోలి మధుసూదన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్లు పాల్గొని జి.యస్.టి. వస్తు సేవల పన్ను 18 శాతం నుండి 0 శాతం వరకు వివిధ రకాల వస్తువులపై భారీగా తగ్గియ్యడంతో ధరలు భారీగా తగ్గి మధ్యతరగతి సామాన్యులకు ధరలు అందుబాటులోకి వస్తాయని తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగడంతో పాటు వస్తు ఉత్పత్తి పెరుగుతుందని,ఈ నెల 22 వ తేదీ నుండి తగ్గిన ధరలు అందుబాటులోకి వస్తాయని, మోడీ గారు పేద మధ్యతరగతి ప్రజలకు దసరా బతుకమ్మ పండుగా సంబరాలు తెచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, జిల్లా నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొత్తపల్లి ప్రమోద్, మండల ప్రధాన కార్యదర్శిలు , బాకీ నర్సింహా,సూరికంటి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు రేగట్టే రూక్న గౌడ్,చింతపల్లి వెంకన్న,మండల కార్యదర్శి పగిల్ల వెంకన్న,కురుపాటి వరప్రసాద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.....**



**నల్లగొండ సెప్టెంబర్ 10 (అక్షర కలం ):**

బుధవారం నాడు స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సభ జరిగింది. ముఖ్యఅతిధిగా పాల్గొన్న తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి లో ఉన్న పెద్దలు ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పై వ్యంగ్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి ఓటమి చెందినప్పటికీ నైతికంగా సుదర్శన్ రెడ్డి గారు విజయం సాధించారని చెప్పారు. ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసిన తట్టుకోని నిలబడడాన్ని సుదర్శన్ రెడ్డి గారిని సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ అభినందిస్తుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని భాజపా హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటమంతా వెట్టిచాకిరి దున్నేవాడికి భూమి కావాలని డిమాండ్తో సాగిందన్నారు. నాటి వీరతెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇటీవల కురిసిన వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం పరామర్శించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నాటి జాగిర్దారు, భూస్వామ్య వ్యవస్థకు, నైజామ్ నవాబుకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పోరేటు చేతిలో కీలుబోమ్మలుగా ప్రధానమంత్రి పనిచేస్తున్నారని విమర్శించారు. దేశంలో ప్రజలకు కనీస మౌళిక సౌకర్యాలను కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. నిత్యావసర వస్తువులు ధరలు పెరగడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందన్నారు. ప్రవేటు కంపెనీలను, కార్పోరేట్ పెద్దలను ప్రోత్సహించడానికే ధరలను పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, ఊట్కూర్ నారాయణరెడ్డి, పి నర్సిరెడ్డి, కొండ అనురాధ, నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, వెంకన్న, కుంభం కృష్ణారెడ్డి, సర్దార్ అలీ, కుర్తాల భూపాల్, బొల్లు రవీంద్ర కుమార్, పందిరి శ్యాంసుందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

### నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ,సెప్టెంబర్,10 (అక్షర కలం )**

తెలంగాణ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని సాగర్ రోడ్ లో గల రజక భవనం ఎదుట చాకలి ఐలమ్మ విగ్రహానికి ఈరోజు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,సట్టు శంకర్, పలువురు రజక సంఘం నేతలు పాల్గొన్నారు.



# ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం..ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**నల్లగొండ,సెప్టెంబర్ 10 (అక్షర కలం )**

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చిట్యాల ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు బుధవారం సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద బండ సెంటర్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పొలం పంట చేనుపై దాడి చేసి పండించిన పంట తీసుకపోవడానికి విసునూరు దొరలు వస్తే అప్పటి సంఘం అండతో రోకలి బండ తీసుకుని తరిమికొట్టిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు ఆ పోరాటమే దొరలకు వ్యతిరేకంగా సామాన్యులు కూడా తిరగబడగలం అని ధైర్యాన్ని నింపిందని అన్నారు. ఆమె ఉద్యమ స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని




పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణగా చూపిస్తు ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చేస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కులాలు, మతాలకు అతీతంగా భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి. మల్లు స్వరాజ్యం షోయాబుల్లాఖాన్ బందగి ముగ్ధమ్ మొయినుద్దీన్ లాంటి ఎందరో వీరుల రక్త తర్పణంతో పదివేల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని 4వేల గ్రామాలు స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడ్డాయని గుర్తు చేశారు సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు పల్లె పల్లెనా వాడ వాడన ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అవుట రవీందర్, గాదె నరసింహ, పాక లింగయ్య, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, గంజి నాగరాజు, సలివోజు సైదాచారి, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కన్నె కంటి సత్యనారాయణ, సర్దార్ ఆలీ, కందుల అశోక్, నోముల యాదయ్య, మన్నె శంకర్ తెలకలపల్లి శ్రీను, జక్కల పృథ్వీ మిరియాల శ్రీవాణి, కోట సైదులు సీత వెంకటయ్య లతీఫ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర గవర్నర్ రాక

## ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నల్గొండ లోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి....

**నల్లగొండ, సెప్టెంబర్,10 (అక్షర కలం ):**

బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో




కలిసి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్న స్నాతకోత్సవ వేదికను పరిశీలించారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి బాధ్యతలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. గవర్నర్ రాకను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా అధికారులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏర్పాట్లు, ఇతర అంశాలను అందులో పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.15 న ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్ అండ్ బి అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్,




ఫాగింగ్ వంటివి చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ రాక సందర్భంగా ముందు నుండే ఎం జి యూనివర్సిటీ లో పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేస్తామని, తనిఖీలు ఉంటాయని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే ఆ రోజు లోపలికి అనుమతించడం జరుగుతుందని, గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున నలుగురు బృందం సభ్యులు ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్స్ లను కోరారు .రాష్ట్ర గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే అందరి పేర్ల జాబితాను ముందే సమర్పించాలని ఆయన కోరారు.





అంతకు ముందు యూనివర్సిటీ వైట్ ఛాన్సర్ ఖాజా అల్లా హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల 15 న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం లో భాగంగా ఉదయమే స్పెషల్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రాథమిక సమాచారం మేరకు ఉదయం 11 గంటలకు రాష్ట్ర గవర్నర్ వస్తారని, తర్వాత కాన్వకేషన్ లో పాల్గొంటారని, ఈ సందర్భంగా 22 మంది పి హెచ్ డి సాధించిన విద్యార్థులు, 57 మంది గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం ఉంటుందని, అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటాయని, ఒంటిగంటకు కార్యక్రమాల అనంతరం గవర్నర్ తిరిగి వెళ్తారని,రాష్ట్ర గవర్నర్ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు గాను యూనివర్సిటీలో సుమారు 12 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎం జి యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్ ,ఎలక్ట్రిసిటీ డి ఈ నదీం అహ్మద్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ అధికారులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# సమగ్ర బాలల పరిరక్షణ పథకంలో భాగంగా... బాలల పరిరక్షణ కమిటీ సభ్యుల సమావేశం....

**అక్షర కలం / ప్రతినిధి :**

??గ్రామంలో బాల్యవివాహాలను అరికట్టాలని , బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు జరిపించాలని, చిన్న వయసులో వివాహాలు జరిపిస్తే వచ్చే అనర్థాల గురించి...??మరియు బాలికల సంరక్షణలో తల్లి పాత్ర కీలకమని, ప్రతిరోజు మంచి చెడులపై అవగాహన కల్పించాలని.. మరియు బాలికలపై జరుగుతున్న వేధింపులకు ఫోక్సో చట్టం ద్వారా శిక్షలు విధించబడతాయని ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, ఈ పథకం అవగాహన కర్త రాము గారు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి గారు, సూపర్వైజర్ నాగమణి ,అంగన్వాడి టీచర్ మంగమ్మ, ఆశ వర్కర్ లింగమ్మ, వివోఏ సుజాత, మరియు గ్రామ ప్రజలు మహిళా సంఘాల సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955